## నయా మాల్



# మూడు స్విచ్చులు.. మూడు ప్లగ్గులు!!

**ఇంట్లో** ఉన్నప్పుడైనా.. ప్రయాణాల్లో అయినా.. ఒకే ప్లగ్‌తో మల్టిపుల్ డివైస్‌లకు ఛార్జింగ్ పెట్టాల్సి రావడం ఇబ్బందే! విదేశీ ట్రిప్‌లో ఉన్నా, సొంతూరికి వెళ్తున్నా.. చార్జింగ్ సమస్య వచ్చి పడుతూనే ఉంటుంది. ఇలాంటి సందర్భాల్లో KIN4GADGETS MX 3 పిన్ యూనివర్సల్ ట్రావెల్ అడాప్టర్ ఉంటే చాలు. ఎలాంటి టెన్షన్ అవసరం లేదు. 3 వే మల్టీ ప్లగ్ ఉండటంతో ఒకే సారి ఫోన్, ల్యాప్‌టాప్, పవర్ బ్యాంక్ లాంటి డివైస్‌లను కనెక్ట్ చేసుకోవచ్చు. వేరే కన్వర్టర్స్ తీసుకెళ్లాల్సిన అవసరం లేకుండా.. ఏ దేశం ప్లగ్ అయినా ఈ అడాప్టర్ ద్వారా వాడొచ్చు. ఇది ట్రావెల్ కోసం మాత్రమే కాదు.. ఇంట్లోనూ చాలా ఉపయోగపడే వస్తువు. ప్రతి ప్లగ్‌కూ ప్రత్యేకమైన స్విచ్ ఉండటం వల్ల కనెక్ట్ చేసిన డివైస్‌లను వేటికవే ఆన్/ఆఫ్ చేసుకోవచ్చు. రెగ్యులర్ మల్టీ ప్లగ్‌ల్లో లేని మరెన్నో భద్రతా ఫీచర్లు ఉన్నాయిందులో. దాంతో.. ఎలక్ట్రానిక్ ఉపకరణాలకు మరింత రక్షణ కల్పిస్తుంది.

**ధర:** రూ.350
**దొరుకు చోటు:** https://shorturl.at/tEEkI

# చేతికి ఓ స్మార్ట్‌ఫోన్..



**థింక్ డిఫరెంట్!!** అనేదే మీ నినాదమైతే.. ఈ వాచ్‌ని ట్రై చేయండి. ఇదే ఎందుకంటే.. ఇప్పుడొస్తున్న స్మార్ట్ వాచ్‌లు అన్నీ ఫోన్‌తో లింక్ అయ్యే పనిచేస్తాయి. అలా కాకుండా వాచ్‌లోనే సిమ్ కార్డుని ఇన్సర్ట్ చేసి వాడితే.. అలాంటిదే ఈ వాచ్. 4G VoLTE కాలింగ్ ఉంది. అంటే.. స్మార్ట్‌వాచ్ నుంచే ఫోన్‌లో మాదిరిగా కాల్స్ మాట్లాడుకోవచ్చు. GPS ట్రాకింగ్, హెల్త్ మానిటరింగ్ కూడా చేయొచ్చు. సింపుల్‌గా చెప్పాలంటే.. ఇప్పుడు మీ చేతికే 4G కనెక్టివిటీ ఉన్న Fire-Boltt 4G Pro వాచ్‌ని పెట్టుకోవడం అన్నమాట. ఏవైనా మెసేజ్‌లు వచ్చినా ఫోన్‌లోనే చెక్ చేసుకోవచ్చు. 2.02 అంగుళాల TFT డిస్‌ప్లేతో క్లియర్ విజువల్స్, స్మూత్ టచ్ ఎక్స్‌పీరియెన్స్ డిస్‌ప్లే దీని సొంతం. బిల్ట్‌ఇన్ GPS ట్రాకింగ్ సపోర్ట్‌తో రన్నింగ్, సైక్లింగ్ వంటి అవుట్‌డోర్ యాక్టివిటీస్ కోసం కచ్చితమైన లొకేషన్ ట్రాకింగ్ అందిస్తుంది. కేవలం కాలింగ్ కోసం మాత్రమే కాదు.. బీపీ, SpO2, హార్ట్‌రేట్ మానిటరింగ్ లాంటి హెల్త్ ఫీచర్స్ కూడా ఉన్నాయి. 400mAh బ్యాటరీతో రోజంతా హ్యాపీగా వాడుకోవచ్చు. IP67 వాటర్ రెసిస్టెన్స్‌తో వర్షం వచ్చినా, జిమ్‌లో వర్కౌట్ చేస్తున్నా ఎటువంటి టెన్షన్ లేకుండా వాడొచ్చు.

**ధర:** రూ.1,999
**దొరుకు చోటు:** https://shorturl.at/nEAv7

# ఎక్కడైనా.. ఎప్పుడైనా.. డేటా సేవ్!



1TB పోర్టబుల్ SSD.. ఒక్కమాటలో చెప్పాలంటే వేగం, భద్రత కలిసిన స్టోరేజ్ డివైజ్. 800MB/s స్పీడ్‌తో ఫాస్ట్ ట్రాన్స్‌ఫర్ చేయొచ్చు. అనుకోకుండా కిందపడినా.. 2 మీటర్ల డ్రాప్ ప్రొటెక్షన్ ఉంది. హమ్మయ్యా.. ఇంకేంటి!? ఎంతో కష్టపడి తీసిన ఫొటోలు, ఎడిట్ చేసిన వీడియోలు, ఉద్యోగానికి అవసరమైన ఫైళ్లు... ఏవైనా సేఫ్‌గా స్టోర్ చేసుకోవచ్చు. హై-స్పీడ్ SanDisk 1TB పోర్టబుల్ SSD ది బెస్ట్ ఆప్షన్. ఇది లైట్ వెయిట్ కూడా. ప్రొటెక్షన్, పోర్టబిలిటీ విషయానికొస్తే.. ఈ SSD ట్రావెలింగ్ ప్రొఫెషనల్స్, ఫొటోగ్రాఫర్స్, కంటెంట్ క్రియేటర్స్‌కి బెస్ట్ చాయిస్. 2 మీటర్ల వరకూ డ్రాప్ ప్రొటెక్షన్ ఉండటంతో ఎక్కడైనా ఈజీగా క్యారీ చేసుకోవచ్చు. రబ్బర్ హుక్‌తో బ్యాగ్, బెల్ట్ లూప్‌కి అటాచ్ చేసుకోవచ్చు. USB 3.2 Gen 2 కనెక్టివిటీతో ఫాస్ట్ ఫైల్స్ షేరింగ్ కూడా ఇస్తుంది. SanDisk మూడు సంవత్సరాల వారంటీతో ఈ స్టోరేజ్ డివైస్‌ని అందిస్తున్నది.

**ధర:** రూ.6,999
**దొరుకు చోటు:** https://shorturl.at/2Uj0w

# ప్రొఫెషనల్ వాయిస్ కోసం..







**చాలా తక్కువ** బరువున్న మైక్‌లు తగిలించుకుని వీడియోలు చేయాలా? అయితే, వీటి బరువు కేవలం 9 గ్రాములే.. అందుకు వీటిని సూపర్ లైట్‌వెయిట్ మైక్‌లు అనొచ్చు. 1000 అడుగుల దూరం వరకూ వాయిస్ ట్రాన్స్‌మిషన్ చేయచ్చు. హై సౌండ్ నాయిస్ క్యాన్సిలేషన్ సపోర్ట్ కూడా ఉంది. ఇంతకీ ఏంటా మైక్‌లు అంటారా? Hollyland Lark M2 మైక్‌లు. వీడియో క్రియేటర్స్, వ్లాగర్స్, ఇంటర్వ్యూస్, లేదా ప్రొఫెషనల్ స్ట్రీమింగ్ కోసం.. క్లియర్, స్టూడియో-గ్రేడ్ ఆడియోలను ఈ వైర్‌లెస్ మైక్రోఫోన్‌తో రికార్డు చేయొచ్చు. 1000ft/300m ట్రాన్స్‌మిషన్ రేంజ్ కలిగి ఉండటంతో ప్రమాదం లేకుండా స్టేబుల్ ఆడియో కనెక్టివిటీ లభిస్తుంది. నాయిస్ క్యాన్సిలేషన్ సపోర్ట్‌తో శబ్దం లేని క్వాలిటీ సౌండ్ అందిస్తుంది. మోనో అండ్ స్టీరియో మోడ్‌తో డిఫరెంట్ ఆడియో అవసరాలకు తగినట్టుగా మార్చుకోవచ్చు. 40 గంటల బ్యాటరీ లైఫ్ ఇస్తుంది. ఇన్‌స్టంట్ పెయిరింగ్ సపోర్ట్‌తోనూ వాడుకోవచ్చు. Hollyland బ్రాండ్ ఏడాది వారంటీతో వీటిని అందిస్తున్నది.

**ధర:** రూ.12,490
**దొరుకు చోటు:** https://shorturl.at/nEAv7